ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం । 18 । సెప్టెంబరు । 2025 పేజీలు 7

3 పునరుద్ధరణ పనుల పరిశీలన



# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

## రైతు కమిషన్ రాష్ట్ర చైర్మన్ కోదండ రెడ్డి

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం





కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17. (ప్రజాజ్యోతి).తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కామారెడ్డి పట్టణంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి అనంతరం కలెక్టరేట్ లో పోలీసు వందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ గావించి ప్రజలను ఉద్దేశించి నిజాం నిరంకుశ రాజరిక పాలనలో తెలంగాణ ప్రాంత ప్రజలు అనుభవించిన బాధలనుండి తెలంగాణ సాయుధ పోరాటం మరియు ఇతర ప్రజా ఉద్యమాల ద్వారా విముక్తి పొంది 17 సెప్టెంబర్ 1948లో పోలీస్ చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమై తెలంగాణ ప్రజలు పొందిన స్వేచ్ఛ స్వాతంత్రం తీరు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ద్వారా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లాలో అమలు గురించి జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగించిన తెలంగాణ వ్యవసాయ మరియు రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి.

ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులచే హాస్పిటల్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కామారెడ్డి ఆర్డిఓ వీణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

– కామారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ గావించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం సంస్థానంలో తెలంగాణ ప్రజలు నిజాం ప్రభువులు, దొరలు, దేశ్ముకుల దోపిడీకి, దౌర్జన్యానికి గురై ఎలాంటి స్వాతంత్రం, మానవహక్కులు లేకుండా వెట్టి చాకిరి చేస్తూ జీవించేవారు. అలాంటివారు సంఘటితమై సాయుధ పోరాటం చేసి భారతదేశ ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడం ద్వారా భారత ప్రభుత్వం స్పందించి పోలీస్ చర్య తీసుకోవడం ద్వారా నిజాం రాచరిక పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాల చేపట్టిందని ఈ కార్యక్రమాలను జిల్లాలో ప్రజా ప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా చేపట్టామని అన్నారు. ఇటీవల జిల్లాలో సంభవించిన భారీ వర్షాల నుండి జిల్లా ప్రజలను రక్షించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా కృషి చేసిన వారందరి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చందర్ నాయక్, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పులి దాడిలో దూడ మృత్యువాత

నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని అటవీ ప్రాంతంలో పులి సంచారం స్థానికులను భయాందోళనకు గురిచేస్తోంది. మండలంలోని నర్సింగ్‌రావుపల్లి శివారులో అటవీ ప్రాంతంలోకి మేతకు వెళ్లిన సుబ్బారి సాయిలు అనే రైతు లేగ దూడెను బుధవారం పులి కొరికి చంపేసింది. గతంలో కూడా ఈ ప్రాంతంలో కొన్ని గొర్రెలను పులి చంపినట్లు గ్రామస్థులు తెలిపారు. దాదాపు 4 నుంచి 5 పులులు ఈ ప్రాంతంలో సంచరిస్తున్నాయని చెబుతున్నారు. పులి సంచారంతో సమీప గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.

# నీట మునిగి రైతు గల్లంతు

నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17. స్నానం చేయడానికి వెళ్లి ఓ వ్యక్తి నీట మునిగి గల్లంతైన ఘటన నిజాంసాగర్ మండలంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాలు.. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మొగులయ్య (35) అనే రైతు గ్రామ స్మశాన వాటిక సమీపంలో గల జానకమ్మ కుంట వద్ద స్నానం చేయడానికి కుంటలో దిగి ప్రమాదవశత్తు నీట మునిగి గల్లంతయ్యాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ముమ్మరంగా సహాయక గాలింపు చర్యలను చేపట్టారు.

# కరెంట్ షాక్‌తో ఇద్దరు

# రోడ్డు ప్రమాదంలో మరో ఇరువురు

**కమ్మర్ పల్లి సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి.**



కమ్మర్ పల్లి మండల కేంద్రం గాంధీనగర్ కు చెందిన కొండపల్లి లక్ష్మణ్ వయస్సు 39 , చిత్తారి నర్సింలు,వయస్సు 30 లు ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర గల చౌట మొట్ట కాల్వ లో చేపలు పట్టడానికి వెళ్లి వారి వద్ద గల కరెంటు వైర్ ను సబ్ స్టేషన్ నుండి గ్రీన్ సిటీ వరకు వెళ్లే లో టెన్షన్ కరెంటు సప్లై అయ్యే లైనుకు వెయబోగా ప్రమాదవశాత్తుగా 11 కెవి హై టెన్షన్ కరెంట్ సప్లై అయ్యే లైనుకు వేసిన 18 వైరు తగలడంతో కరెంట్ షాక్ తగిలి చనిపోయారని తగు చర్య కొరకు లక్ష్మణ్ భార్య సాయమ్మ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయనైనదని పోస్టుమార్టం కొరకు మృతదేహాలను ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించనైనదని కమ్మర్ పల్లి ఎస్ఐ జి. అనిల్ రెడ్డి తెలిపారు.

**మాక్లూర్ సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి)**



రోడ్డు ప్రమాదంలో తండ్రి,భార్య మృతి చెందిన ఘటన మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే.. నందిపేట్ మండలం తల్వేద గ్రామానికి చెందిన నీరడిచింటు, తన భార్య పూజ,తండ్రి నారాయణతో కలిసి మోటార్ సైకిల్ పై నిజామాబాద్ వైపు వెళుతున్నారు. మాక్లూర్–దాస్ నగర్ మధ్యలో వాహనం అదుపుతప్పి కింద పడ్డారు. ఈ ప్రమాదంలో నారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. చింటూ, పూజ తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పూజ మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.









నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్17 (ప్రజా జ్యోతి). ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకు నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామపంచాయతీలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ రావు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ లలిత కుమారి జెండా ఆవిష్కరించారు.











# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి.**
కామారెడ్డి మండల ఇస్రోజీవాడి గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో మండల అభివృద్ధి అధికారి ఎబ్సిభ రాణి జెండా ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి ఎబ్సిభ రాణి మాట్లాడుతూ మండల ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మండలంలో ఆయా గ్రామ పంచాయతీల ఆవరణలో మండల రెవెన్యూ కార్యాలయాల్లో మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ శాఖ ఆవరణలో మరియు వివిధ శాఖల కార్యాలయంలో జెండా ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎఫ్ సి భా రాణి ఏ ఈ రాము గ్రామపంచాయతీ అధికారి దుబ్బాక కల్పన మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి**
. కామరెడ్డి మండలం గర్గుల్ జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వీరబ్రహ్మం జెండా ఆవిష్కరించారు మండల పరిధిలోని వివిధ శాఖలు ఈ కార్యక్రమానికి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమానికి పాఠశాల సిబ్బంది పాఠశాల సిఆర్పి రాములు గ్రామ మాజీ సర్పంచ్ రవితేజ గౌడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

**రాజంపేట సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి).**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆదేశాల ప్రకారం రాజంపేట మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షులు సావుసాని సంపత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కొమరం భీమ్, కాళోజీ, వందేమాతరం రామచంద్రరావు, దాసరథి, చాకలి ఐలమ్మ తదితర ఉద్యమకారులు, కవులు, కళాకారులు పోరాడి చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సరం తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేయడం చారిత్రక ఘట్టమని అన్నారు. అందుకే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17ను విమోచన దినోత్సవంగా బీజేపీ నిర్వహిస్తుందని తెలిపారు. కాళోజీ మాటలను ఉటంకిస్తూ %-% “పుట్టుక నీది%ొ% చావు నీది%ొ% జీవితమంతా దేశానిది” అని అందరికీ జ్ఞాపకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రటరీ గంగారెడ్డి, సీనియర్ నాయకులు పిట్ల శీను, గ్రామ అధ్యక్షులు సాయిరెడ్డి, రాజిరెడ్డి, రాము, బూత్ అధ్యక్షులు సంజీవరెడ్డి, రాజిరెడ్డి, నాగరాజు, ప్రవీణ్, నరేష్, కిషోర్, నాగరాజు తదితరులు, జిల్లా మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గాంధారి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**
గాంధారి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మండల బీజేపీ అధ్యక్షులు మధుసూదన్ జాతీయ పతాకావిష్కరణ చేసి అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ%-% నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కొమరం భీమ్, చాకలి ఐలమ్మ, వందేమాతరం రామచంద్రరావు, కాళోజీ, దాసరథి తదితర ఉద్యమకారులు పోరాడి చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం వచ్చిన ఏడాది తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో “ఆపరేషన్ పోలో” ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడం చారిత్రక ఘట్టమని వివరించారు.“పుట్టుక నీది%ొ% చావు నీది%ొ% జీవితమంతా దేశానిది” అన్న కాళోజీ మాటలను ఉటంకిస్తూ ప్రజలు దేశభక్తి భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**గాంధారి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**
గాంధారి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన తహసీల్దార్ రేణుక చౌహన్ మాట్లాడుతూ… “ప్రజల అవసరాలు తీర్చడమే నిజమైన ప్రజా పాలన. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉంటూ సేవలందిస్తోంది. ప్రజల భాగస్వామ్యం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలతో ముందుకు సాగి, తమ జీవిత స్థాయిని మెరుగుపరచుకోవాలి” అని తెలిపారు.ఆమె మరింతగా మాట్లాడుతూ… “ప్రజా పాలన దినోత్సవం అనేది పాలనలో పారదర్శకత, బాధ్యత, సమానత్వం పెంపొందించే వేదిక. అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా పనిచేసినప్పుడే గ్రామీణాభివృద్ధి సాధ్యం అవుతుంది” అని వివరించారు.మండలంలోని అన్ని శాఖల కార్యాలయాలలో జెండా ఆవిష్కరణలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17.**
బాన్సువాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మాజీ ఆర్టీసీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సూచనల మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విలీన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది..అనంతరం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17న తెలంగాణ చరిత్రను మరో మలుపు తిప్పిన రోజు శతాబ్దాల బానిస సంకెళ్ళను తుంచేసిన ఉద్వేగన సందర్భం.భారతదేశానికి స్వతంత్రం వచ్చి ఏడాది అయిన ఇంకా స్వేచ్ఛ కోసం ఎదురుచూస్తున్న జాతి చేసిన పోరాటం ఫలించిన క్షణం రాజరికం పరిసమాప్తమై ప్రజాస్వామ్యం పరిడవెల్లిన అద్భుత పరిణామం.ప్రతి తెలంగాణ పౌరుడు నినాదించిన తారీకు సెప్టెంబర్ 17 అందుకే తెలంగాణ చరిత్రలో ఇది సువర్ణ అక్షర లిఖితం.1948 సెప్టెంబర్ 17న పోలీస్ చర్యతో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయాడు.దీంతో తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనమైంది.అందుకే సెప్టెంబర్ 17న తెలంగాణ స్వాతంత్ర సాధనలో అమరులైన వీరులకు నివాళులు అర్పిస్తూ విలీన దినోత్సవంగా జరుపుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా మాజి రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షులు డాక్టర్ అంజిరెడ్డి, నార్ల రత్నకుమార్, బోడ రాంచందర్, సాయిబాబా, మోచి గణేష్, రమేష్ యాదవ్,గాండ్ల కృష్ణ, శివ సూరి,గాండ్ల మహేష్,ఇషాక్, నాయిని మొగులయ్య,గులేపల్లి మొగులయ్య, నర్సింలు, సాయిలు,రజాక్, సమీర్, సంజయ్, మన్నె అనిల్, హన్మంత్,ఆటో మౌలా, నాగనాథ్, వేణు యాదవ్,ఎన్,సాయిలు,లక్ష్మణ్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మద్నూర్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి.**
డోంగ్లి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ గిర్ధవర్ సాయిబాబా అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ శ్రీలేఖ జెండా ఆవిష్కరించిన ఎంపీడీవో కార్యాలయంలో వెంకట్ నరసయ్య జెండా ఆవిష్కరించిన గ్రామ పలానా అధికారులు పాల్గొన్నారు

**నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 17 (ప్రజా జ్యోతి).**
సిరికొండ మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు పెద్దోళ్ల గంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15 లభించినప్పటికీ ప్రజాకారుల అరచకాల నుండి తెలంగాణ ప్రజలకు నిజమైన స్వాతంత్రం 1948 సెప్టెంబర్ 17న లభించిందని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢ సంకల్పంతో ఆపరేషన్ పోలో విజయవంతమై హైదరాబాద్ రాష్ట్రం ఐదు రోజుల్లోనే భారతదేశంలో విలీనం అయ్యిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్, మండల అధ్యక్షుడు గుర్రం సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ధర్పల్లి బాబురావు, మాలోత్ రాజేందర్, రామస్వామి, జిల్లా నాయకుడు అల్లూరు రాజేశ్వర్ రెడ్డి, రోండ్ల శ్రీనివాస్, దాసరి లింబాద్రి, సీనియర్ నాయకుడు తాళ్ల శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు చౌటుపల్లి ప్రభాకర్, బీజేవైఎం అధ్యక్షుడు పోతుగంటి మధు, తలకట్ల గంగారెడ్డి, కనగందుల గోపి, వావిలాల అజయ్ కుమార్, బచ్చు మారుతి, సూర్నీడ గోపి శ్రావణ్ రెడ్డి, కామాని కిరణ్, నేల కంటి సాధు, మాద రాజేందర్, బాడాల ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పునరుద్ధరణ పనుల పరిశీలన





కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17. (ప్రజాజ్యోతి). సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పిఆర్ రోడ్డు నుండి చుక్కాపూర్ మాచారెడ్డి పిడబ్ల్యుడి రోడ్డు వరకు గల బండ రామేశ్వరంపల్లి రోడ్డు మారమ్మత్తు పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇటీవల కురిసిన అధిక వర్షాల వలన తేగిపోయిన రోడ్లు మరమ్మత్తు అనంతరం త్వరగా పూర్తి చేయించి ప్రజల రవాణా కోసం ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని అనిదులతో చేపట్టిన ఈ రోడ్డు మరమ్మత్తు పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయించవలసిందిగా పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించినారు. ఇట్టి కార్యక్రమములో ఇఇ పంచాయతీరాజ్ దుర్గాప్రసాద్, పాల్వంచ తహసిల్దార్ హిమబిందు, మండల అభివృద్ధి అధికారి కే.శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ దోమకొండ స్వామి, ఏఈఈ లు సంజయ్, తేజస్విని పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ద్రోణవల్లి సతీష్



బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి). కాంగ్రెస్ నాయకులు బీర్కూర్ మాజీ జడ్పిటిసి సభ్యులు మరోసారి మానవత్వంతో పాటు సామాజిక బాధ్యతను చాటుకున్నారు ఇటీవల బైరాపూర్ గ్రామంలో వరుసగా చోటుచేసుకున్న విషాద ఘటనలతో పలువురు కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయి. కొందరు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, మరికొందరు జీవనాధారాన్ని కోల్పోయారు. ఈ నేపథ్యంలో బుధవారం సతీష్ స్వయంగా బైరాపూర్ గ్రామానికి వెళ్లి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ, వారి పరిస్థితిని ప్రత్యక్షంగా చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా జీవనోపాధికి ఆధారంగా ఉన్న వ్యక్తులను కోల్పోయిన కుటుంబాల గురించి విచారం వ్యక్తం చేసి, వారికి అవసరమైన సహాయాన్ని అందించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సుమారు15 కుటుంబాలకు రూ. 5,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట గుమ్మ లక్ష్మణ్, శ్రీనివాస్, శ్రీశైలం గౌడ్, స్వరూప శ్రీనివాసు, లింగమయ్య తదితరులు ఉన్నారు.

## లింగాపూర్ లో విశ్వ కర్మ జయంతి



కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి . విశ్వ బ్రాహ్మణ సంఘం లింగాపూర్ ఆధ్వర్యం విశ్వ కర్మ జయంతి సందర్భంగా విగ్రహ పూజ కార్యక్రమం మరియు జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా ఊరేగింపు,అన్న ప్రసాదం కార్యక్రమం జరిగింది. దీనిలో సంఘ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వడ్ల లక్ష్మీపతి కమిటీ సభ్యులువడ్ల రాములు వడ్ల సత్యం కమ్మరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి మోడీ జన్మదినం

**ప్రజా జ్యోతి బీర్కూర్ సెప్టెంబర్17**

జన్మదిన వేడుకలు భరతమాత ముద్దుబిడ్డ దేశ ప్రధాని శ్రీ దామోదర్ దాస్ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బీర్కూర్ మండల కేంద్రంలో రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది క ఈ కార్యక్రమంలో బీర్కూర్ బిజెపి మండల అధ్యక్షులు నాగేల్ల సాయికిరణ్ ప్రధాన కార్యదర్శి యోగేష్ మండల ఉపాధ్యక్షులు రాము హనుమాన్లు, వడ్ల బసవరాజ్ ,బిజెపి సీనియర్ నాయకులు పోచి గోండ ,కిసాన్ మోర్చా అధ్యక్షులు రమేష్, లింగాపురం రవి,బిజెపి నాయకులు పండరి ,నగేష్, ప్రవీణ్ , కార్యకర్తలు సందీప్, వెంకట్ ,శ్రావణ్, జగదీష్, పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం విజయవంతం

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17. (ప్రజాజ్యోతి).**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో జీవనజ్యోతి సేవా సంఘం, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి బ్లడ్ సెంటర్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 96 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప రాజకీయ చతురత కలిగిన మేధావి భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. శిబిరంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. రక్తదాతలకు కామారెడ్డి రైల్వే ఎస్ఐ సాధు లింబాద్రి ప్రశంస పత్రాలను, హెల్మెట్ లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి,ఎస్సై సాధు లింబాద్రి లను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కె కళాశాల ప్రిన్సిపాల్ అమృత దత్తాద్రి,సాందీపని డిగ్రీ కళాశాల అధ్యాపకులు సురేష్,ప్రభాకర్ బద్దం నిశాంత్ రెడ్డి,జీవన్,వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17.**

బాన్సువాడ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను బిజెపి మాజీ ఎమ్మెల్యే బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండల లక్ష్మీనారాయణ ఎగరవేయడం జరిగింది అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా బాన్సువాడ పట్టణం అయ్యప్ప మందిరంలో నరేంద్ర మోడీ పేరుపైన అర్చన అభిషేకం అన్నదానం నిర్వహించడం జరిగింది అనంతరం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మెగా రక్తదానం శిబిరం నిర్వహించడం జరిగింది అనంతరం అన్నదానం కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈసందర్భంగా బిజెపి మాజీ ఎమ్మెల్యే బాన్సువాడ నియోజకవర్గం ఇన్చార్జ్ ఎండాల లక్ష్మీనారాయణ భాయ్ సాబ్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రము 1947 ఆగస్టు 15 నాడు స్వాతంత్రం రాగా మన తెలంగాణ ప్రాంతానికి మాత్రం 1948 సెప్టెంబర్ 17 నాడు స్వాతంత్రం రావడం జరిగిందని అప్పటి రజాకారులు మన తెలంగాణ ప్రజల యొక్క ప్రాణాలు తీయడంతో పాటు మహిళలపై అత్యాచారాలు హత్యలు చేసే భయభ్రాంతులకు గురిచేయడం జరిగింది ఎంతోమంది త్యాగఫలంగా తెలంగాణకు విమోచనం వచ్చిందని గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే తెలంగాణలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం గా అధికారులకు నిర్వహిస్తామని మోసం చేసిందని. ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటని. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నాడు హైదరాబాదులో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమే వస్తుందని అప్పుడు తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపుతామని. ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి బిజెపి రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి మక్కన్న అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు చిరంజీవి ఉమేష్. నాగరాజు. దత్తు ఉపాధ్యక్షులు గజ్జల మహేష్ అనిల్ రామకృష్ణ బిజెపి సీనియర్ నాయకులు శ్రీధర్ సాయిలు మోహన్ రెడ్డి విట్టల్ రెడ్డి నసురాబాద్ మండల అధ్యక్షులు చందూరి హనుమాన్లు బీర్కూర్ మండల అధ్యక్షులు సాయికిరణ్ బిజెపి నాయకులు సాయిబాబా చీకటరాజు పాశం భాస్కర్ రెడ్డి కొండని గంగారం అశ్విన్ గుప్త విశాల్ సాయి రెడ్డి శంకర్ అంజయ్య సంతోష్ నాగరాజ్ లక్ష్మణ్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.









**ఎల్లారెడ్డి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి )**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను పెట్టుకోవాలని బుధవారం ఎల్లారెడ్డి మండల బిజెపి పార్టీ నాయకులు స్థానిక ఆర్డీఓ పార్థ సింహారెడ్డికి బిజెపి నాయకులు వినతి పత్రంతో పాటు ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను అందజేశారు. ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా ఈ వినతి చేసినట్లు బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు, పట్టణ అధ్యక్షులు రాజేష్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బత్తిని దేవేందర్, మర్రి బాలకిషన్, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, ఎస్ఎన్ రెడ్డి, ప్యాల రాములు, తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లారెడ్డి సెప్టెంబర్-17(ప్రజా జ్యోతి)**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బుధవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ బీజేపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాడ్వాయి మండల కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు జాతీయ జెండాను ఎగరావేశారు. అనంతరం బైక్ ర్యాలీని కామారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీగా బయలుదేరి తాడ్వాయి మండల కేంద్రంలోని,లింగంపేట్ వరకు అక్కడ జాతీయజెండ ఎగురవేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో లక్ష్మాపూర్ గ్రామంలో జాతీయ జెండ ఎగురవేసి ఎల్లారెడ్డి అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండ ఎగురవేశారు. పట్టణంలో బైక్ ర్యాలీగా విధుల గుండా తిరుగుతూ విమోచన దినోత్సవాన్ని చాటి చెప్పారు. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసి మెగ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో వివిధ గ్రామాల భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, యువకులు మోడీ జన్మదినం సందర్భంగా ఉత్సాహంతో ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా సుమారు 58 యూనిట్ల రక్తదానం చేశారు.

## గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

గాంధారి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి). గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో బుధవారం రోజు స్వస్త్ నారి సశక్త్ పరివార అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్ఎల్హెచ్పీ వైద్యురాలు మహేశ్వరి మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలని, సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. అలాగే పౌష్టికాహారం లోపం శిశువుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అన్నపూర్ణ, ఆశా వర్కర్లు పాల్గొని గ్రామ మహిళలకు అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.



## ఇస్రోజీవాడిలో ఇందిరమ్మ ఇళ్లు పరిశీలన




కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి. కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ఈరోజు గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో ఎన్సిబా రాణి ఏఈ రము ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం జరిగింది గ్రామంలో మొత్తం 22 ఇండ్లు సాంక్షన్ అయ్యాయి మూడు ఇండ్లు సెకండ్ బిల్లు తీసుకోవడం జరిగింది 13 ఇండ్లు మొదటి బిల్లు తీసుకోవడం జరిగింది ఇంకా మొదలు పెట్టినవారు తొందరగా కంప్లీట్ చేసి గ్రామాన్ని ఇందిరమ్మ ఇండ్లను కార్యక్రమాన్ని మందంజలో ఉంచాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎఫ్ సి బారాని ఏ ఈ రాము గ్రామపంచాయతీ అధికారి దుబ్బాక కల్పన మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిపిఓగా రవి



కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి. కామారెడ్డి మున్సిపల్ లోని 6వ వార్డు పాత రాజంపేట గ్రామానికి ఇంతకుముందు వీఆర్వో ఉండేవారు ఇప్పుడు వాళ్ళ ప్లేస్ లో జి పి ఓ గా రవిని గవర్నమెంట్ మన గ్రామానికి నియమించింది ఈ శుభ సందర్భంలో జిపిఓగా రవిని పాతారాజంపేట పోచమ్మ గుడి వద్ద మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ ఘనంగా సన్మానించారు దీనిలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ హైమద్ %దీ%రవి రాములు రాజ్ కుమార్ కిషన్ నరేష్ భాస్కర్ వెంకట్ కొండల్ రెడ్డి చంద్రం రవి భూమయ్య నరేష్ రెడ్డి భాస్కర్ రమేష్ బాలరాజ్ లింగం రాజయ్య గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు.

## ఎస్జిఎఫ్ మండల జట్టుకు గురుకుల విద్యార్థులు ఎంపిక



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ - 17(ప్రజా జ్యోతి ): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న వాలీబాల్ అండర్ 14, 17 జట్లను బుధవారం ఎల్లారెడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎంపిక నిర్వహించారు. దీనిలో భాగంగా తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు వాలీబాల్ ఎల్లారెడ్డి మండల జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మహమ్మద్ రఫత్ తెలిపారు. త్వరలో గాంధారిలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో జరిగే జిల్లా స్థాయి పోటీలో వీరు పాల్గొంటారన్నారు. ఎంపికైన నలుగురు విద్యార్థులను బుధవారం పాఠశాల పిఈటి జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు బాలరాజ్, ప్రవీణ్, మంజూర్ ఖాన్ తదితరులు అభినందించారు.

## కొత్త అధ్యక్షులు వీరే



రాజంపేట సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి). ఎల్లారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండలంలోని 12 గ్రామాలకు కొత్త అధ్యక్షులను నియమిస్తూ, మండల కార్యవర్గంలో మార్పులు చేసినట్లు మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా సరిలాల్, జనరల్ సెక్రటరీగా శంకరిగారి బలరాజును, 18 మంది కోఆర్డినేటర్లను నియమించినట్లు తెలిపారు.

గ్రామాధ్యక్షుల వివరాలు: బస్వన్నపల్లి - శశికాంత్ రెడ్డి ఆర్గొండ - చౌదరి రాజు అన్నారం - బ్యాతల కిషన్ కొండాపూర్ - ఎనుగుల సాయిలు గుడితాండ - ఇల్యా నాయక్ ఎల్లారెడ్డిపల్లి - అనీల్ గౌడ్ షేర్ శంకర్ తండా - రమేష్ నాయక్ గుండారం - సిద్దిరాంరెడ్డి నడిమితాండ - దేవిసింగ్ ఎల్లాపూరం - ప్రవీణ్ కుమార్ సిద్ధాపూర్ - పూర్ణ చందర్ రానున్న స్థానిక ఎన్నికలలో పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సల్మాన్, మండల సీనియర్ నాయకులు వినోద్ మదన్, శ్యామయ్య, శివయ్య సంజీవ రెడ్డి, సహాదేవ్, శ్రీధర్, స్వామి యాదవ్, దేవిసింగ్, నర్సింలు, శివయ్య, సాయిలు, మాజీ సర్పంచ్లు బీరయ్య, లక్ష్మన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

ఎల్లారెడ్డి సెప్టెంబర్-17(ప్రజా జ్యోతి). మండలంలోని మల్లాయిపల్లి ప్రాథమిక పాఠశాలలను బుధవారం మండల విద్యాధికారి రాజులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మధ్యాహ్నం భోజనం వండుతున్న తీరును, పాఠశాలల పరిసరాలు, పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. పాఠశాలలో వసతులు, విద్యార్థుల ఆహార మెనూ, వంట గదిని పరిశీలించారు. రోజువారి మెనూను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల నుంచి భోజన నాణ్యతపై ఫీడ్బ్యాక్ తీసుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఉపాధ్యాయుల హాజరును పరిశీలించి ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు. ఇక నుంచి పైఅధికారులు నిరంతరం ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఏదేని లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, ఉపాధ్యాయులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గొడవపడ్డ ఇరు వర్గాలపై కేసు నమోదు

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి గ్రామంలో గొడవ పడ్డ ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. వాడి గ్రామానికి చెందిన మారుతిరావు ఇంటిముందు ఉన్న మురుగుకాల్వను పదిహేను రోజుల క్రితం నాందేవ్ తన హార్వెస్టర్ తో ధ్వంసం చేయగా బాగుచేయించుమని పలుమార్లు చెప్పిన స్పదించకపోవడంతో బుధవారం పంచాయితీ కార్యదర్శి నరేష్ మురుగుకాల్వను బాగుచేయించమని తెలియజేయడంతో నాందేవ్ అతని కుటుంభ సభ్యులు మారుతీరావు అతని కుటుంబ సభ్యులపై సుత్తెతో నుదుటిపై కొట్టి అసభ్య పదజాలంతో దూషించారని మారుతీ రావు భార్య సునంద ఫిర్యాదులో తెలిపారు. కాగా గత ఆదివారం నాందేవ్ తన ఇంటిపైకి వంగిన చింతకొమ్మలను తీసివేయాలని మారుతీ రావును అడుగగా పాతకక్షలతో గొడవకు దిగి అసభ్య పదజాలంతో దూషించి కర్రలతో కొట్టడంతో వెన్నుపై గాయం అయ్యిందని నాందేవ్ భార్య పార్వతీబాయి ఫిర్యాదులో తెలిపారు. దింతో ఇరు పక్షాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



సదాశివనగర్ సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి). సదాశివనగర్ మండల కేంద్రంలో విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్య క్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వడ్ల మురళి,ప్రధాన కార్యదర్శి వడ్ల లింగం,కోశాధికారి రవి,సంఘం ప్రతినిధులు వడ్ల నర్సింహులు,వడ్ల బాల్ చంద్రం,వడ్ల బాల్ రాజు, వెంకటేశం,శ్రీనివాస్,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యం పూర్తి చేయాలి

**-ఏపీఎం రాంనారాయణ గౌడ్**



నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యం పూర్తి చేయాలని నాగిరెడ్డిపేట్ ఏపీఎం రాంనారాయణ గౌడ్ అన్నారు. బుధవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘల వీవోఏ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ నెల నాటికీ ఈ సంవత్సర టార్గెట్ లో 50 శాతం ఋణ లక్ష్యాన్ని పూర్తి చేయాలనిసిబ్బందికి సూచించారు. వివో పుస్తక నిర్వహణ పై సిబివో ఆడిటర్ గారు వీవోఏలకు అవగాహన కల్పించారు. మహిళా సంఘాలకు అకౌంటింగ్ ప్రతి నెల ఎప్పటికి అప్పుడు పూర్తి చేయాలని,ఆన్లైన్ పనులు ప్రతి నెల ఎంటర్ చేయాలి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంత,కార్యదర్శి మంజుల,కోశాధికారి మమత,సీసీలునారాయణ,దత్తు,రమేష్,రషీద్,రవి,నజీర్ సావిత్రి అకౌంటెంట్ రాజు ఆపరేటర్ రవి, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.ల

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



కమ్మర్ పల్లి సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి). కమ్మర్ పల్లి మండలం కోనసముందర్ గ్రామానికి చెందిన మూడు బాధిత కుటుంబాలను బుధవారం బాల్కొండ శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డీ పరామర్శించారు. బాధితులకు మనో ధైర్యాన్ని ఇచ్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రజా ప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సొసైటీ చైర్మన్ సామ బాపురెడ్డి,మాజీ సర్పంచ్ ఇంద్రాల రూప రాజు,వైస్ ఎంపీపీ,పాలేరు శేఖర్, నారాయణ, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న సీపీ చైతన్య

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 17 (ప్రజా జ్యోతి). నిజామాబాద్ జిల్లా రూరల్ డిచ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నడిపల్లి గ్రామ శివారులో బుధవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న అశోక్ గాబ్రీ (35)సం అనే వ్యక్తి అదుపుతప్పి రోడ్డు ప్రక్కన పడి పోవడం జరిగింది. అట్టి వ్యక్తికి తలకు బలమైన గాయాలయి తీవ్రంగా రక్తస్రావంతో బాధపడుతున్నటువంటి వ్యక్తిని, అటువైపు నుంచి వెళుతున్నటువంటి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, గమనించి తన కారు ఆపి ఆ వ్యక్తిని పరామర్శించి తక్షణమే అంబులెన్స్ కు ఫోన్ చేసి అంబులెన్స్ లో ఆ వ్యక్తిని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా డిచ్పల్లి ఎస్సై ఎం.డి షరీఫ్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కొండాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యం



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 17 (ప్రజా జ్యోతి). కొండాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి కనబడుటలేదు. నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ ఎస్సై జె రామకృష్ణ అందించిన వివరాల ప్రకారం మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన కుంచెం సుమన్ మంగళవారం మధ్యాహ్నం మద్యం తాగి వచ్చి ఇంటిదగ్గర భార్యను డబ్బులు అడగగా భార్య డబ్బులు ఇవ్వనందున ఇంట్లో నుండి ఎటో వెళ్లిపోయారని అతని భార్య కుంచెము లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 17 (ప్రజా జ్యోతి).**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం నిజాంబాద్ జిల్లా రూరల్ డిచ్పల్లి తెలంగాణ విశ్వ విద్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగాపరిపాలనా భవనం ముందు తెలంగాణ యూనివర్సిటీ వైస్ -ఛాన్సర్ ప్రొఫెసర్. టి. యాదగిరిరావు రిజిస్ట్రార్ప్రో. ఎం. యాదగిరి తో కలిసిజాతీయ జెండా ఆవిష్కరించినారు. అనంతరం వైస్ - ఛాన్సర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు మాట్లాడుతూ.. తెలంగాణా చరిత్రను మరో మలుపు తిప్పిన రోజు ఇదని శతాబ్దాల బానిస సంకెళ్లను తుంచేసిన ఉద్విగ్న సందర్భమన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడాది అయినా స్వేచ్ఛ కోసం ఎదురుచూస్తున్న జాతి చేసిన పోరాటం ఫలించిన రోజన్నారు. రాజరికం పరిసమాప్తమై ప్రజాస్వామ్యం పరిఢవిల్లిన అద్భుత పరిణామమే ఈరోజుకున్న ప్రాధాన్యత అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణా సమాజం నిజాం కబంద హస్తాల నుంచి విమోచన పొందిన రోజన్నారు. ఈ దేశం భారతదేశం అని గర్వంగా ప్రతీ తెలంగాణా పౌరుడు నినదించిన తారీఖు సెప్టెంబర్-17 అని అభిప్రాయపడ్డారు. అందుకే తెలంగాణా చరిత్రలో ఈ తేదీ సువర్ణాక్షరంగా లిఖితమైందన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ డా. ప్రవీణ్ మామిడాల, డైరెక్టర్ ప్లేస్మెంట్ సెల్ డాక్టర్ నాగరాజు పాత, అడిషనల్ కంట్రోలర్ డాక్టర్ శాంతాబాయి, డైరెక్టర్ పి ఆర్ ఎ.డాక్టర్ ఏ పున్నయ్య పిడి డాక్టర్ నేత తెలంగాణ విశ్వవిద్యాలయ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

**రెంజల్, సెప్టెంబర్, 17 (ప్రజా జ్యోతి).**
రెంజల్ మండలంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ ఎమ్మార్వో కార్యాలయం పోలీస్ స్టేషన్, గ్రామపంచాయతీ,గ్రంథాలయం ఐకేపీ సెంటర్ లో జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతం తో పాటు తెలంగాణ గీతాన్ని పాడారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ శ్రవణ్ కుమార్, ఎంపీడీవో కమలాకర్, ఆయ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కమ్మర్ పల్లి సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి.**
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం రోజున కమ్మర్ పల్లి మండలం నాగపూర్ గ్రామ సచివాలయం కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకవిష్కరణ ను గ్రామ కార్యదర్శి సంధ్య చేశారు. కార్యక్రమంలో చైర్మన్ పాలేపు నర్సయ్య, అశోక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## మెగా రక్తదాన శిబిరం

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 17( ప్రజా జ్యోతి) భారత ప్రభుత్వ కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడల ప్రాముఖ్యత శాఖ ఆదేశాల మేరకు రక్తదాన్ అమృత్ మహోత్సవ్ 2.0 కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా రూరల్ డిచ్పల్లి తెలంగాణ వర్సిటీలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించినట్టు ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త ఆచార్య రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైస్ ఛాన్సర్ ఆచార్య టి. యాదగిరిరావు మాట్లాడుతూ.. రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడమని ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం మూడుసార్లు రక్తదానం చేయాలని సూచించారు. దీనివలన తలసేమియా వ్యాధితో పాటు ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారికి ఎంతో మేలు చేసినవరామౌతము. ఇలాంటి కార్యక్రమాలతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. గౌరవ అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ఆచార్య ఎం యాదగిరి మాట్లాడుతూ.. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్య వంతులగా జీవించవచ్చని అత్యవసర సమయంలో ఆక్సిడెంట్ వంటి కేసులలో ఉపయోగం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రక్త దాతలను అభినందించారు. రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు బుస్సా ఆంజనేయులు ఈ కార్యక్రమాన్నిపర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీతో పాటు గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్. ఎస్ ఎస్ ఆర్. వాగ్దేవి. ఆర్కే డిగ్రీ కళాశాల కామారెడ్డి తెలంగాణ రెసిడెన్షియల్ మర్క్ ల్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్( పి ఆర్ ఓ ) ఏ పున్నయ్య. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ స్వప్న, డాక్టర్ స్రవంతి, డాక్టర్ సంపత్, డాక్టర్ అలీమ్ ఖాన్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీస్, జూనియర్ అసిస్టెంట్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ జన్మదిన వేడుకలు

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ):సెప్టెంబర్ 17.**
ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామంలో భారతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోదీ దామోదర్ దాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో జన్మదిన వేడుకలను ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో జాతీయ పథకాన్ని ఎగరవేయడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో శ్రీ నరేంద్ర మోడీ దామోదర్ దాస్ 75వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రక్త దాన శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా రూరల్ ఇంచార్జ్ దినేష్ కులాచారి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ భారతదేశాన్ని ప్రపంచ పటంలో మూడవ స్థానంలో నిలిపిన నేతగా తన జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నరు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ అభిమానులు స్వచ్ఛందంగా దాదాపు 50 మంది వరకు రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో నరేంద్ర మోదీ దామోదర్ దాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సీత రామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో శ్రీరాముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఇందల్వాయి బిజెపి శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు పండ్ల పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు లోలం సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షుడు నాయిడి రాజన్న, మాజీ సర్పంచ్ కుంట మోహన్ రెడ్డి, మాజీ జిల్లా కన్వీనర్ కే పి రెడ్డి, లోకాని గోపి, చిన్ను, శ్రీనివాస్, అశోక్, దాసు, ప్రసాద్.





# వేడుకలు

**రెంజల్, సెప్టెంబర్ 17( ప్రజాజ్యోతి) :**
విశ్వ వేదికపై భారత గౌరవాన్ని నూతన శిఖరాలకు చేర్చిన నేత ప్రతి భారతీయుని గుండెల్లో ఆశ, విశ్వాసం నింపిన నాయకుడు,భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు రెంజల్ మండలం నీలా ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు క్యాతం యోగేష్ బిజెపి పార్టీ రెంజల్ మండలం అధ్యక్షులు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ సేవలు గుర్తుచేసుకుంటూ... కేక్ కట్ చేసి,పదవ తరగతి పిల్లలకు పరీక్ష ప్యాడ్లు , పెన్నులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. అనంతరం నీలా గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ కోసం ప్రముకులు చేసిన త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండలం స్థానిక సంస్థల ఇంచార్జి శ్రీ కుర్రెళ్ల శ్రీధర్ అన్నగారు, తాజా మాజీ జడ్పీటీసీ మేక విజయ సంతోష్ మరియు జనరల్ సెక్రటరీ ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపికృష్ణ వివిధ కార్యదర్శి లు పాల్గొన్నారు....



## ఘనంగా విశ్వకర్మ జయంతి

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17. బిబిపేట మండల కేంద్రంలోని కాళికామాత ఆలయ సన్నిధిలో విశ్వకర్మ సంఘ అధ్యక్షులు కమ్మరి ప్రసాద్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని విశ్వకర్మలు సతీ సమేతంగా విశ్వకర్మ సంఘ సభ్యులు అందరూ కలిసి బుధవారం రోజు విశ్వకర్మ జయంతి పూజ కార్యక్రమాన్ని ప్రతి ఏటా అలాగే పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన తదుపరి తీర్థప్రసాదాలు స్వీకరించి తరువాత వారంతా మడివంటలను ఆరగించి అన్నదాన ప్రసాదాన్ని అందరికీ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వకర్మ అధ్యక్షులు కమ్మరి ప్రసాద్ మరియు మహిళా మణి హేమలత మాట్లాడుతూ... మా బీబీపేట గ్రామంలో మా విశ్వకర్మలు అందరూ ప్రతి ఏటా మా ఆలయం దగ్గరకు అన్ని కుటుంబాలు హాజరై పూజా కార్యక్రమాలే కాకుండా మంగళ హారతులతో మడివంటలను ఆరగించి విశ్వకర్మ భగవానునికి అట్టి మహా నైవేద్యాన్ని ఆరగించిన తర్వాత అట్టి ప్రసాదాన్ని అందరికీ అందజేస్తాం విశ్వకర్మ భగవానుని పూజలు ఎంతో ఘనంగా జరుపుకుంటాం అన్నారు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.

## రక్తదానం

**కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి.**



కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను గ్రామ బిజెపి అధ్యక్షులు పర్స మైపాల్ ఎగరవేయడం అనంతరం మన ప్రియతమ నాయకులు దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా ఇస్రోజీ వాడి గ్రామానికి చెందిన బిజెపి అధ్యక్షులు పర్స మైపాల్ రక్తదానం చేశారు మన దేశానికి స్వతంత్రం 1947 సెప్టెంబర్ 17 నాడు స్వతంత్రం రావడం జరిగిందని అప్పటి రజకారులు మన తెలంగాణ ప్రజల యొక్క ప్రాణాలు తీయడంతో పాటు మహిళలపై అత్యాచారాలు భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే తెలంగాణలో సెప్టెంబర్ 15న తెలంగాణ వేసిన దేశంగా అధికారులు నిర్వహిస్తామని మోసం చేసిందని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు తెలంగాణ వేసిన దినోత్సవం అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15 నాడు హైదరాబాదులో తెలంగాణ యువజన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ అధ్యక్షుడు పర్సనల్ రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు.

## అంగన్వాడి టీచర్లకు అవగాహన



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 17 (ప్రజా జ్యోతి). భీంగల్ ప్రాజెక్టు పరిధిలోని సిరికొండ మండల అంగన్వాడీ టీచర్లకు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పోషణ్ బీ పడాయిబీ 3 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 3 నుండి 6సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య పోషణను గురించి తెలియజేయడం జరిగింది. జీరో నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బరువు ఎత్తులు తీయడం సామా మామ పిల్లలను గుర్తించడం గురించి టీచర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు అరుణకుమారి, సవిత, నాగలక్ష్మి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్రసాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకం : జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



మద్నూర్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి. మద్నూర్ మండల కేంద్రంలో జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కార్యవర్గ సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమాజానికి అవసరమైన సమాచారాన్ని ప్రజలకు అందించడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, అలాగే అభివృద్ధి, సామాజిక సంక్షేమ పథకాలకు కాపలాదారులుగా నిలవడంలో జర్నలిస్టుల పాత్ర చాలా ముఖ్యమైనదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు సందూర్ వార్ హన్మండ్లు, ఉపాధ్యక్షులు శివాజీ అప్పా,ప్రధాన కార్యదర్శి కర్రెవార్ బాలాజీ, కార్యదర్శి ఆకుల పాండు, కోశాధికారి నగేష్ పాలేకర్ లను శాలువాతో సన్మానించారు.



# ప్రజాపాలన దినోత్సవం



కమ్మర్ పల్లి సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో చైర్మన్ పాలెపు నర్సయ్య జాతీయ పతాకవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, డైరెక్టర్లు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 17 (ప్రజా జ్యోతి).**
తెలంగాణ సాయుధ పోరాట వీరుల స్ఫూర్తితో రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామ్య పాలన జాతి నిర్మాణం మనుగడలో ప్రతీ పౌరుడి పాత్ర కీలకమని ప్రజాస్వామ్య విలువలు ప్రణవిల్లినప్పుడే సమాజం వికసిస్తుందని సత్యశోధకు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య అన్నారు. రాచరిక పాలన ముగిసి భారత సమాఖ్యలో భాగమై ప్రజాస్వామిక యుగంలోకి ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రజా పాలన మరియు జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని పాఠశాల సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్, 17**
ఇందల్వాయి.మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15 లభించినప్పటికీ ప్రజాకారుల అరచకాల నుండి తెలంగాణ ప్రజలకు నిజమైన స్వాతంత్రం 1948 సెప్టెంబర్ 17న లభించిందని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢ సంకల్పంతో ఆపరేషన్ పోలో విజయవంతమై హైదరాబాద్ రాష్ట్రం ఐదు రోజుల్లోనే భారతదేశంలో విలీనం అయ్యిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ. మాజీ అధ్యక్షుడు నాయుడు రాజన్న. రాజు జగత్ సింగ్. దాసరి శంకర్. కుమ్మరి భాస్కర్. సుదర్శన్ హోటల్. గన్నారం కిషన్. ప్రవీణ్ జితేందర్ మండలనాయకులు పాల్గొన్నారు..

**రెంజల్, సెప్టెంబర్, 17 (ప్రజా జ్యోతి) :**
తెలంగాణ సాయుధ పోరాట వీరుల స్ఫూర్తితో రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామ్య పాలన జాతి నిర్మాణం మనుగడలో ప్రతీ పౌరుడి పాత్ర కీలకమని ప్రజాస్వామ్య విలువలు ప్రణవిల్లినప్పుడే సమాజం వికసిస్తుందని మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ అన్నారు. రాచరిక పాలన ముగిసి భారత సమాఖ్యలో భాగమై ప్రజాస్వామిక యుగంలోకి ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రజా పాలన మరియు జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్బంగా అయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఏకార్ పాషా, మాజీ సర్పంచ్ జావిదోద్దిన్, నితిన్ పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# దృశ్యమాలిక









